# పేద ప్రజల పక్షపాతి ఆర్డిటిని కాపాడాలంటూ వైసీపీ నిరసన



ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మే 2 ప్రభాతవార్త

ఆర్‌డిటి సంస్థకు అండగా బ్రహ్మసముద్రం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరప్ప మండల పరిషత్ అధ్యక్షులు కంభం చంద్రశేఖర్ రెడ్డి వైసిపి మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవ్ ఆర్‌డిటి సేవ్ అనంతపురం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ర్యాలీగా వెళ్లిన నాయకులు ఫాదర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సేవ్ ఆర్ డి టి సేవ్ అనంతపూర్ అంటూ నినాదాలు




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చేసుకుంటూ అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా అందులో పేదరికంతో ఉన్న జిల్లాను 50 సంవత్సరాలుగా ఆదుకుంటున్న ఆర్డిటి సంస్థ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు వికలాంగులకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారు ముఖ్యంగా మహిళలకు సంఘాల ద్వారా వ్యవసాయానికి డ్రిప్ ఇరిగేషన్ ఇతరత్రా పనిముట్లు పేదలకు ఉచితంగా ఇల్లు నిర్మించారు పేద పిల్లలకు విద్యాన్ని అందిస్తూ ఎంతో ఉన్నత విద్యకు ఫ్రీగా ప్రతి సంవత్సరం 350 నుంచి 400 మందిని ఇంటర్ నుండి డిగ్రీ వరకు ఉచితంగా ఉన్నత విద్య అందించారు ఆర్ డి టి ద్వారా వైద్యం అంటే చెప్పలేని సేవలు అందించారు కళ్యాణదుర్గంలో ఆర్డిటి హాస్పిటల్ చేసినంత సేవా ఇంతవరకు ఏ హాస్పిటల్ అందించలేదు అటువంటి సేవ గర్భిణీలకు పిల్లలకు బాలింతలకు కొన్ని లక్షల మందికి ఇక్కడ సేవలందించారు ఇంకా అనేక కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకున్నారు. అటువంటి ఆర్డిటి సమస్యను ఈరోజు ఎన్డీఏ ప్రభుత్వం ఎన్డీఏలో భాగస్వామ్యం మన రాష్ట్ర ప్రభుత్వం కలిసి వచ్చే ఎఫ్‌ఏఆర్‌సి ద్వారా వచ్చే నిధులను నిలిపివేయడం జరిగింది. ఈఆర్డిటి సంస్థ ఎంతోమంది పేద ప్రజలు బ్రతుకులు ఈ ఆర్డిటిపై ఉన్నాయి వాళ్ళందరూ బ్రతుకులు అనాధ కాకుండా కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది కాబట్టి నీదిళితి దాన్ని తక్షణమే రెన్యువల్ చేయాలని చేసి అనంతపురం జిల్లా పేద ప్రజల ఆశాజ్యోతి ఆర్డిటి సమస్యను కాపాడాలని పేద ప్రజలకు అండగా ఆర్డిటి ఆర్డిటికీ అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పలు అనుబంధ విభాగాల నాయకులు వైసీపీ కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజచార్యుల జయంతోత్సవం.



జయంతోత్సవాన్ని జరుపుకుంటున్న శ్రీ వైష్ణవ సమాజ బంధువులు

రాయదుర్గం రూరల్, మే 02 ప్రభాతవార్త:

దేవుడు అందరి వాడని, సామాన్యుల కు స్వర్గం దొరకడానికి నేను నరకానికి పోవ డానికైనా సిద్ధమని చాటి చెప్పి సమాన త్వపు భావనలకు మొట్ట మొదటిగా ప్రతిజ్ఞాపూనిన మహోన్నత పురుషుడు శ్రీమద్ భగవత్ రామానుజచార్యులని శ్రీ వైష్ణవ సమాజం అధ్యక్షులు ఏపి శ్రీధర్, కార్యదర్శి దేవరెడ్డిపల్లి రాజేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీవైష్ణవ సమాం ఆధ్వర్యంలో శ్రీమద్ భగవత్ రామానుజచార్యుల 1008వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీ కార్యక్రమంలో శ్రీవైష్ణవ సమాజం కోశాధికారి కృష్ణమూర్తి, సభ్యులు సుబ్రహ్మణ్యశర్మ, సింహాద్రి,ఆనంద్,సంతోష్, సత్య నారాయణ, యాదవ సంఘం అధ్యక్షులు బంగి ఉమా శంకర్, కార్యదర్శి కేడిమిబాబు, వైస్ ప్రెసిడెంట్ తిమ్మరాజులు, కోశాధికారి నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ మద్దిలేటి ప్రభాకర్ మరియు శ్రీ వైష్ణవ సమాజ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి ఎంపిడివో రామకృష్ణ

గుమ్మఘట్ట మే 2 ప్రభాతవార్త

ఆధార్ ప్రత్యేక శిబిరాల కొనసాగింపు కోసం మే నెల 05.0.2025 నుండి 08.05.2025 వరకు మరియు 12.05.2025 నుండి 15.05.2025 వరకు గుమ్మఘట్ట మండల పరిధిలోని 75 వీరాపురం మరియు గుమ్మగట్ట గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు కాబట్టి ఆధార్ నమోదు కేంద్రం నందు (0 6 సంవత్సరాలు) అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు, మరియు పాఠశాల విద్యార్థులు ఇతరులు బాలలు క్రొత్త ఆధార్ నమోదు మరియు పాత ఆధార్ కార్డు నందు మార్పులు, చేర్పులు కొరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు అంగన్వాడి కార్యకర్తలు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయం పిల్లల తల్లిదండ్రులకు చేరవేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తగు చర్యలు గైకొనవలెను మరియు అందరూ సచివాలయ సిబ్బంది ఈ సమాచారాన్ని మండలంలోని ప్రజలకు తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉందని ఎంపిడిఓ రామకృష్ణ పేర్కొన్నారు.

## కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్వైజర్

బ్రహ్మసముద్రం మే 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని 14 సచివాలయాలను పరిధిలో కల 57 అంగన్వాడి కేంద్రాల నందు గల 11 నుంచి 18 సంవత్సరాల కిషోర్ బాలికల మే రెండవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు కిషోరి వికాసం వేసవి శిక్షణ లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడిలో కిషోర్ బాలికలందరిని సమావేశపరిచి ఒకరినొకరు పరిచయ కార్యక్రమం అనంతరం వారు చదువు పైన శ్రద్ధ కొనసాగించాలని వారు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని సాధించుకునేంతవరకు వారు చదువుకున్న శ్రద్ధ కొనసాగించాలని సమాచారాన్ని పరిజ్ఞానాన్ని అలవర్చుకోవడం స్నేహితులు ఒకరికొకరు సహాయం చేసుకునే పద్ధతులు సాంఘిక నైపుణ్యాలను బోధించడం తప్పుడు మార్గమందామా తప్పులు చేయకూడదు అని అంటే ఇది కాకుండా బాల్య వివాహం చేసుకున్నగా కలిగే నష్టాలు గురించి మేనరిక వివాహాల గురించి వాళ్ళ దృష్టికి వచ్చినప్పుడు 1098కి కాల్ చేయమని ఈ కిషోర్ బాలికలందరికి అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హెల్త్ డిపార్ట్మెంట్ మహిళా పోలీస్ అంగన్వాడి వర్కర్స్ కిషోర్ బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శంకర జయంతి వేడుకలు

హిందూపురం మే 02 ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

హిందూపురం పట్టణంలో శుక్రవారం శంకర జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శంకర జయంతి సందర్భంగా సాయంత్రం స్వామివారికి పట్టణంలో రథోత్సవం నిర్వహించారు. మొదట స్వామివారికి వివిధ



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. శంకర జయంతి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన చైర్మన్



ట్రాన్ఫార్మర్ ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, పి,ఏలు

హిందూపురం టౌన్ మే 02 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ముదిరెడ్డిపల్లి లోని భాగ్యనగర్ లో 100 కే వి కెపాసిటీ గల కొత్త ట్రాన్స్ఫార్మర్ను శుక్రవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పి,ఏలు సురేంద్ర, శ్రీనివాస రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ మాట్లాడుతూ భాగ్యనగర్ వాసులు ట్రాన్స్ఫార్మర్ లేక ఇబ్బంది పడుతున్నారని గతంలో తనకు విన్నవించడం జరిగింది వారి విన్నపం మేరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో బాలుడు మృతి

హిందూపురం టౌన్ మే 02 ప్రభాతవార్త



మృతి చెందిన అశ్విన్ ఆరాధ్య

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో శుక్రవారం సాయంత్రం వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకుడు వాల్మీకి లోకేష్ కుమారుడు అశ్విన్ ఆరాధ్య 11 కరెంట్ షాక్ తో మృతి చెందాడు. ఇంటి సమీపంలోని పాఠశాల ఆవరణలో క్రికెట్ ఆడుతుండగా బాలు పాఠశాల మిద్దెపైకి వెళ్లడంతో బాలు తీసుకునేందుకు అశ్విన్ పైకి వెళ్ళాడు ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అక్కడ ఉన్న కరెంటు వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడిని వెంటనే ప్రభుత్వాసు పత్రికితరలించగా మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కాగా బాలుడి తండ్రి వాల్మీకి లోకేష్ ఓ కేసులో జైల్లో ఉన్నాడు.

## సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నుకేష్

బొమ్మనహాల్. మే 2 ప్రభాతవార్త:

వైయస్సార్ సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైరగొండ నుంకేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నుంకేష్ మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా (General Secretary) బైరగొండ నుంకేష్ ను నియమించినందుకు, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డికి, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ రెడ్డికి, నియోజకవర్గంలో ఉండే వైసిపి నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సాధారణ మండల సర్వసభ్య సమావేశం



అధికారులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారంపై సూచనలు చేస్తున్న ఎంపీపీ కరణం పుష్పావతి.

విడపనకల్లు, మే 2 ప్రభాత వార్త :

మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్యసమావేశం జరిగింది. మండలప్రజాపరిషత్ అధ్యక్షురాలు కరణం పుష్పావతి భీమిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశాన్ని ఎంపీడీవో షకీల బేగం నిర్వహించారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారుల నుండి సరైన ప్రోటోకాల్ పాటించడం లేదని, వారి వ్యవహారశైలి సరిగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ కరణంపుష్పావతి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసిపనిచేస్తేనే ప్రజలసమస్యలు పరిష్కారమవు తాయని అన్నారు. ప్రతి అధికారి రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని, తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని ఆమె అధికారులకు సూచించారు. ముఖ్యంగా, రానున్న వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటికొరత ఏర్పడకుం డా ప్రతి అధికారి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో ప్రజా సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వసల్లి హనుమంతు, పరిపాలనాధికారి భాస్కర్ బాబు, విస్తరణాధికారి సత్యబాబు, వివిధ శాఖల ముఖ్య అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

**గుడిబండ మే 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎస్ఆర్ హట్టి గ్రామంలో రోజా(28) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గత కొంత కాలం క్రితం పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్న రోజా అప్పటి నుండి కడుపు నొప్పితో బాధపడుతు ఉండేదని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న ఆరోగ్యం కుదుట పడకపోవడంతో జీవితం పై విరక్తి చెంది గురువారం రాత్రి సమయంలో తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి పుట్టరంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎఎస్ఐ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పీహెచ్‌సిలో గర్భవతులకు వైద్య పరీక్షలు

### చైర్మన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత



గర్భవతులకు పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

లేపాక్షి, మే 02 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో 75 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, ఒత్తిళ్లకు లోను కారాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. నెల సారి టీకాలను క్రమబద్ధంగా వేయించుకో వాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన జీవితకాలం మాతృమూర్తులకు పౌష్టికాహా రం అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సీతామాలక్ష్మి , ఎంపీ హెచ్ ఈవో సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్ భాగ్య లక్ష్మి , వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకర జయంతి ఉత్సవాలు



లేపాక్షి, మే 02 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన లేపాక్షిలో వీరభద్ర ఆలయానికి సమీపంలోని శివాలయంలో బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో శంకరాచార్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ కుమార్, వేదొక్తంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరాచార్యుల కథను బ్రాహ్మణులకు వివరించారు. అనంతరం అన్నదాన అన్నదాన కార్యక్రమం జరిగింది.

## రాయితీ పై పశు దాణ... రైతుకు ఇస్తోంది ధీమా

రాయదుర్గం, మే 02 ప్రభాతవార్త:

పశువుల ఆరోగ్యం మరియు ఉత్పత్తిని కాపాడడానికి రాయితీపై పశువుల కు నాణ్యమైన సమీకృతధాణని సరఫరా చేయాలని ప్రభుత్వం భావించిందని పశువైద్యాధికారి డాక్టర్ డి.సూర్యనారాయణరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందులో భాగంగా రాయదుర్గం మండలానికి 20 నుండి 25టన్నులఉ పశువుల దాణని కేటాయించడం జరిగిందన్నారు. దాణరకం పెల్లెట్ ఫీడ్/ గుళికలు/ చాక్సిస్/ సమీకృత దాణ, 50కేజీల దాణ పూర్తి ధర రూ.1,110 ఉందని సబ్సీడి 50%పోను రైతు వాటా రూ.555, ప్రభుత్వం సబ్సీడి రూ.555 ఉంటుందన్నారు. ఈ దాణాకు రైతులు తెల్ల రేషన్‌కార్డు కలిగిన పాడి రైతులు అర్హులన్నారు. ప్రారంభంగా ఒక పాడి రైతుకు ఒక బ్యాగ్(50కేజీ)మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. భారత్ పశుధాన్ యాప్‌లో యజమాని పేరఉ మీద పశువు యొక్క కమ్మ లేదా టాగ్ నెంబర్ నమోదు అయిఉండాలన్నారు. యాప్‌లో నమోదైన పశువుకు టీకాలు వేయించి ఉండవాలని, ప్రథమంగా పశుబీమా పథకం కింద పాడిపశువులకు ఇన్సూరెన్స్ వేయించుకున్న పాడి రైతులకు మొదటి అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ నిష్పత్తిఆధారంగా పశుదాణని కేటాయించ డం జరుగుతుందన్నారు. నమోదు కొరకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పశుసంవర్థక సహాయకుడిని గానీ లేదా పశు వైద్య శాలలో ఉన్న పశువైద్యాధికారికి గానీ, కలిసి మరిన్ని వివరాలు తెలుసుకొని ముందుగానే పేరు నమోదు చేయించుకుని రైతు వాటా కట్టవలసి ఉంటుందన్నారు.

## వరి ధాన్యం వాముకు నిప్పు

రాయదుర్గం, మే 02 ప్రభాతవార్త:



అగ్నికి ఆహుతవుతున్న వరి ధాన్యం వాము

రాయదుర్గం మండల పరిధిలోని గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన ఈరన్న అనే రైతుకు సంబంధించిన వారి ధాన్యం వాముకు గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయినట్లు రైతు వాపోయారు. గ్రామంలో తనకున్న ఒకటిన్నర ఎకరం పొలంలో వారిధాన్యాని పండించాడు. కోతకు రావడంతో కోసి కలంలో వరి ధాన్యం వాము వేశాడు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. దీంతో గింజలతో పాటు వరిగడ్డి కూడా పూర్తిగా కాలలిపోయిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిలినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## బాలికలకు కిశోర వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాలు

కణేకల్లు, మే 02 ప్రభాతవార్త:



శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల పరిధిలోని 15 నుండి 18సంవత్సరాల బాలికలకు కిశోర వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ రెండఉ మండలాల పరిధిలోని నచివాలయాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా మొదటి రోజు కార్యక్రమంలో బాగంగా బాలికలు ఒకరినొక్కరు పరిచయం చేసుకోవడం, లక్ష్యాలు నిర్ధేశించుకోవటం లాంట కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్టార్ సూపర్వైజర్లు మరియు మహిళా సంరక్షణా కార్యదర్శులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శతజయంతి వేడుకలకు పార్కింగ్ స్థలాలు గుర్తింపు

పుట్టపర్తి టౌన్, మే 02, ప్రభాసవార్త

భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లోభాగంగా వచ్చే వాహనాల పార్కింగ్‌స్థలాలను అధికారులు ముందస్తుపరిశీలన చేశారు. శుక్రవారం పట్టణ డిఎస్పి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద్, తాసిల్దార్ కళ్యాణ్ తదితరులు పట్టణంలో పలు ప్రదేశాల్లో స్థల పరిశీలన చేశారు. ఈ ఏడాది నవంబర్23న జరిగే భగవాన్‌సత్యసాయిబాబా శతజయంతి వేడుకల కు దాదాపు 11 లక్షల మంది భక్తులు,పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని ట్రస్ట్ వర్గాలు వెల్లడించాయి. పట్టణ పరిసర ప్రాంతాలు, చెరుకూరి గ్రూప్స్ వారి భూములు, నాలుగు వరసల రహదారి ఇరువైపులా, పెట్రోల్ బంకు సమీపంలోని భూములు, ఎనుములపల్లి సమీపంలోని భూములను పరిశీలించారు. లక్షలాదిమంది వేడుకలకువచ్చే అవకాశంఉందని అలాగే వివిఐపీలు రానున్న నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా ఎలీప్యాడ్ స్థలాలను అధికారులు పరిశీలించారు. వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా బయట ప్రాంతాల్లోనే వాహన పార్కింగ్కు అనువైన స్థలాలను ఎంపిక చేపట్టినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సునీత పాల్గొన్నారు.



స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

## కొనకొండ్ల సమ్మర్ స్టోరేజీ ట్యాంకు గట్లకు మరమ్మతులు చేపట్టండి

### -తాగునీరు, విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి -వజ్రకరూరు మండల సర్వసభ్య సమావేశంలో కోరిన ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దేవిబాయి

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త

కొనకొండ్ల గ్రామంలోని సత్యసాయి తాగునీటి పథకం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు మట్టికట్టకు అనేకచోట్ల నెర్రలు చీలడంతో ట్యాంకు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందని వెంటనే పకడ్బందీగా మరమ్మతులు చేయించకపోతే



హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

16 గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడక తప్పదని అధికారులు వెంటనే స్పందించాలని ప్రజాప్రతినిధులు కోరారు. వజ్రకరూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవిబాయి అధ్యక్షతన ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. సభలో పలువురు సభ్యులు మాట్లాడుతూ కొనకొండ్ల సమ్మర్ స్టోరేజీ ట్యాంకు చుట్టూ మట్టికట్టకు ఇటీవలి కాలంలో ఏర్పడిన చీలికలు గురించి సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు మట్టికట్టకు ఏర్పడిన చీలికలకు మరమ్మతులు చేశారని వివరించారు. విద్యుత్‌శాఖ అధికారులు సమావేశానికి రావడంలేదని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదని పలువురు సభ్యులు వాపోయారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 50శాతం రాయితీతో అందిస్తున్న పనిముట్ల గురించి సమాచారం రైతులకే తెలియదని ఎందుకని గోప్యంగా ఉంచుతు న్నారని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ నరేష్‌కుమార్, ఈవోఆర్‌డీ దామోదర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ చిన్నారెడ్డి, ఉపాధిహామీ ఏపీవో లక్ష్మీకాంతబాయి, మండల ఇంజనీర్ మణిభూషణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 550 మార్కులు తెచ్చుకున్న వారికి విమాన ప్రయాణం

### మాట నిలుపుకోనున్న ఎంఈఓ మల్లారెడ్డి



ఎంఈఓ మల్లారెడ్డి ఆధ్వర్యంలో విమాన ప్రయాణానికి సిద్ధమైన విద్యార్థులు

కళ్యాణదుర్గం, మే 2 ప్రభాతవార్త :

పదవ తరగతిలో 550 మార్కులు అంతకు మించి మార్కులు సాధించిన విద్యార్థులను విమానంలో తీసుకువెళతానని బెలుగుప్ప ఎంఈఓ మల్లారెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విమాన ప్రయాణం చేయాలని ఆశించిన విద్యార్థులు పదవ తేదీ పరీక్షలను దీటుగా ఎదుర్కొని మంచి మార్కులు సాధించారు. బెలుగుప్ప మండలానికి చెందిన ఈశ్వరి, మధు శ్రీ, అర్చన, ఇందు, లావణ్య అనే విద్యార్థులు పదవ తరగతిలో 550 కి పైగా మార్కులు సాధించారు. దీంతో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఎంఈఓ మల్లారెడ్డి ఉత్తమమార్కులు సాధించినవిద్యార్థులను బెంగళూరు నుండి హైదరాబాదుకు విమానంలో తీసుకువెళ్లి అక్కడి పర్యాటక ప్రాంతాలను విద్యార్థులతో కలసి పర్యటించనున్నారని విద్యార్థులు తెలిపారు. విమానంలో పర్యటించే అవకాశం రావడంతో విద్యార్థినులలో ఆనందోత్సాహాలు పెట్టమవుతున్నాయి.

## తగరకుంటలో కిషోరీ బాలికల వికాసం కార్యక్రమం

కనగానపల్లి మే 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిడిపిఓ కవిత.

మండలంలోని తగరకుంట గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు శుక్రవారం కిషోరీ బాలికల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నవావేశానికి ముఖ్యఅతిథిగా చెన్నేకొత్తపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కవిత హాజరై మాట్లాడుతూ ఈనెల 2 తేదీ నుండి పదవ తేదీ వరకు కిషోరీ బాలికల వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రామంలో ఉండే యుక్త వయసు వచ్చిన బాలికలు ఈ సమావేశంలో పాల్గొని బాలికలు ఒకరినొకరితో పరిచయాలు చేసుకొని సమాజంలో ఎలా మెలగాలి ఎలాంటి వాటికి దూరంగా ఉండాలనే అనేక విషయాలపై చర్చించడం జరుగుతుందని ఈ సమావేశంలో కిషోరీ బాలికలు పాల్గొనాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి, పంచాయతీ కార్యదర్శి మనోహర్, అంగన్వాడి కార్యకర్తలు, కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

పుట్టపర్తి టౌన్, మే 02, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ కులాల లబ్ధిదారులు స్వయం ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్ అందించే రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ ప్రహల్లాద తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దారిద్ర రేఖకు దిగువనున్న నిరుద్యోగ యువతీ యువకులు 21 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. రుణాల కోసం లబ్ధిదారులు సచివాలయాల్లో కానీ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రుణ దరఖాస్తుల తో పాటు లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోర్ట్ ఫోటోలు, బ్యాంకు పాసు పుస్తకం, సెల్ నెంబర్ జతపరిచి మెప్మా కార్యాలయం నందు ఈనెల 10 లోపు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగం అధికారులను సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

09ATP27_09ATP27.qxd 02-05-2025 PM 10:52 Page 1



# పదిలో ప్రతిభావంతులకు బహుమతులు...!

## ఆదర్శంగా నిలవాలన్న అధికారులు...!

ధర్మవరం, మే2, (ప్రభాతవార్త)



పదిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ, టూటౌన్ సీఐ తదితరులు

ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన కాకతీయ పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలతోపాటు బహుమతులు అందజేసినట్టు పాఠశాల ఫౌండర్ రామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు పది ఫలితాల్లో జిల్లాలో కాకతీయ పాఠశాల మొదటిస్థానంలో నిలవడంతో శుక్రవారం పాఠశాలలో అభినందసభ నిర్వహించారు. ఈ సభకు ఎంఈఓ2 గో పాల్నాయక్, టూటౌన్ సీఐరెడ్డప్ప, జేవీవీ జిల్లాకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డిలు ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... పాఠశాలలో పదిలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం అబినందనీయమన్నారు. వరుసగా మూడవ సారి పాఠశాల పది ఫలితాల్లో మంచి ఉత్తీర్ణతసాధించడం హర్షనీయమన్నారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పదిలో ప్రతిభ చాటిన విష్ణు, లిఖిత,హాసిని, సహన, కుసుమలకు ప్రశంసాపత్రంలోపాటు మెమోంటో, నగదుబహుమతి అందజేశారు.అదేవిధంగా మిగిలిన విద్యార్థులకు మెమోంటో,ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ బృందానికి, నాన్ టీచింగ్ బృందంకు పాఠశాల ఫౌండర్ రామిరెడ్డి, చెన్నక్రిష్ణమ్మ, కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ చేతులమీదుగా పట్టుచీరలను బహుకరించారు.

# ప్రభుత్వాలతో సమానంగా ప్రజలకు సేవలందించిన సంస్థ ఆర్డీటీ...!

## ఎఫ్‌సిఆర్ఎ నిధుల నిలుపుదలపై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖుల వెల్లడి...!

ధర్మవరం,మే2,(ప్రభాతవార్త)





రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పలువురు ప్రముఖులు

ప్రభుత్వాలకు సమాంతరంగా ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ఎ నిధులు నిలిపివేయడం సరైందికాదని నియోజకవర్గ అఖిలపక్ష నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక ఎన్జీఓహోంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లోసీపీఐ, సీపీఎం, జనసేన, ఎమ్మార్పీఎస్, బీఎస్పీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛందసంస్థలు, మేధావులు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడిజిల్లాలో ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఆర్డీటీ ఏ వర్గానికి ఏ మతానికో సంబంధించిందికాదని, అన్ని సంస్థలతో సమానంగా ఆర్డీటీని చూడటంసరైందికాదన్నారు. ఆ సంస్థ అందించే సేవలు ఒకసారి పరిశీలించాలన్నారు. కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతజిల్లాకు ఆర్డీటీ ఒక వరప్రసాదమన్నారు.సంస్థ ఎంతో మంది పేదలకు విద్య, వైద్యంఖి అందిస్తూ సహాయ సహకారాలు అందిస్తోం దన్నారు. కరోనా వంటి సమయంలో కూడా ఎంతోమందికి వైద్యం అందించి ప్రాణాలు నిలబెట్టిన సంస్థఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఉపాధ్యాయల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ సుధాకర్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మికసంఘం రాష్ట్రనాయకులు జింకాచలపతి, జనసేన పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యాంకుమార్, రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కాటమయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్లు ఆయూబ్ ఖన్ ఎల్ ఆదినారాయణ, సీపీఐ నాయకులు రమణ, రవికుమార్, చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ విద్యార్థిని అదృశ్యం...!

## మిస్సింగ్ కేసు నమోదు...!

ధర్మవరం, మే 2(ప్రభాతవార్త)

ధర్మవరంలోని గూడ్స్ షెడ్ కొట్టాలలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చి డిగ్రీ విద్యార్థిని ఆదృశ్యమైంది. టూటౌన్ సీఐరెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు.. హిందూపురం మండలం చలివెందుల గ్రామానికి చెందినఅంకేమహేశ్వరి,నరసింహమూర్తి కుమార్తె జ్యోష్న అనంతపురంలోని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. మూడు రోజులక్రితం ధర్మవరంలోని గూడ్స్ షెడ్ కొట్టాలలో ఉన్న తన పెద్దమ్మ గంగాదేవిఇంటికి వచ్చింది. గురువారం జ్యోత్న ఇంటినుంచి బయటకు వెళ్లింది, రాత్రి అయిన ఇంటికి రాక పోవడంతో బంధువులు, తెలిసిన వారి వద్ద గాలించిన ప్రయోజనంలేదు.దీంతో విద్యార్థిని తల్లిదండ్రుల పిర్యాదుమేరకు అదృశ్యంకింద కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

# మహిళపై దాడి...ఐదుగురిపై కేసు నమోదుచేసిన పోలీసులు...!

ధర్మవరం, మే 2(ప్రభాతవార్త)

పట్టణంలోని జోగోనికుంటలో ఆశాధి వెంకట నాగిని అనే మహిళపై నలుగురు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు....ఆశాదివెంకటనాగిని మామిడికాయల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. అయితే మామిడికాయలు కొనుగోలు విషయంలో ఆశాదివెంకటనాగినిపై లక్ష్మీనారాయణ, కవిత, కాటమయ్య, గంగమ్మలు నానాబూతులు తిట్టి దాడిచేసి గాయపరిచారు. దీంతో ఆశాదివెం కటనాగిని ఇచ్చిన పిర్యాదుమేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# హాకీ క్రీడాకారులకు హాకీస్టిక్ పంపిణీ...!



హాకీ క్రీడాకారులకు స్టిక్లను పంపిణీచేస్తున్న దృశ్యం

ధర్మవరం, మే 2(ప్రభాతవార్త)

హాకీ సత్యసాయి జిల్లా అసోషియేషన్ ఆధ్వర్యంలో వేసవికాలంలో శిక్షణ సందర్బంగా 45 మంది హాకీ క్రీడాకారులకు స్టిక్కులను శుక్రవారం పంపిణీచేశారు. హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్, సత్యసాయిజిల్లా ఆసోషియేషన్ కార్యదర్శి బంధనాధం సూర్యప్రకాశ్ మాట్లాడుతూ....వేసవి శిక్షణసం దర్భంగా క్రీడాకారులందరూహాజరై శిక్షణలో మెలుకువలు నేర్చుకుని హాకీని అబివృ ద్ధి పథంలోకితీసుకెళ్లాల్సి న బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ సత్యసాయిజిల్లా వైస్ ప్రసిడెంట్ గౌరీప్రసాద్, ట్రెజరర్ అంజన్న, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ హాకీ కోచ్ హుస్సేన్, హాకీ సత్యసాయిజిల్లా జాయింట్ సెక్రటరీ అరవిం దగౌడ్, చంద్ర, డైరెక్టర్ మారుతి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

బ్రహ్మసముద్రం మే 2 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

ఎక్సైజ్ కేసుల్లో పట్టు పడ్డ వాహనాలను శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏఈఎస్ రేవతి, కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ బహిరంగ వేలం నిర్వహించారు బహిరంగ వేలంలో బ్రహ్మసముద్రం మండలానికి సంబంధించిన 13 వాహనాలకు వేలం నిర్వహించగా మూడు లక్షల 2570 రూపాయలు వేలం పాటలో వచ్చినట్టు తెలిపారు సెట్టూరు మండలానికి సంబంధించి 5వాహనాలు వేలంపాట నిర్వహించగా 92,630 రూపాయలు వేలంపాటలో వచ్చినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

# ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు నూతన జిమ్‌లు...!

## మంత్రి సత్య కుమార్ సహకారంతో మున్సిపాలిటీలో ఏర్పాటు...!

ధర్మవరం మే 02(ప్రభాతవార్త):



జిమ్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలిస్తున్న బిజెపి నాయకులు, కమీషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ధర్మవరం పట్టణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ నిధులద్వారా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఐదు జిమ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈజిమ్‌లు ప్రజల శారీరకఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు తోడ్పడేలా ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు కానున్నాయి. ఈ జిమ్‌లను జనసాంద్రత కలిగిన వంటి శివనగర్, ఎం.జీ కాలనీ, దుర్గా నగర్, రామ్ నగర్, పోలీస్ క్వాటర్స్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజున మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారితో కలిసి ఆయా ప్రాంతాల్లో స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్బంగా హరీష్‌బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి సుజనాభిప్రాయాలు సేకరించి, తగిన సౌకర్యాలు ఉన్నప్రదేశాల ఎంపిక జరగనుందని తెలిపారు. అలాగే ఈకార్యక్రమం ద్వారా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉచితంగా ఆరోగ్యభద్రతకు అవసరమైన వ్యాయామసాధనాల సదుపాయం మరియు యువతతోపాటు అన్ని వయసులవారూ ఈ జిమ్ముల ద్వారా లాభం పొందగలుగుతారు అని పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, కుంచుపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఆమిద్యాలలో ప్రారంభమైన కిశోరి వికాసం కార్యక్రమం

## -అవగాహన కల్పించిన ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త



ఆమిద్యాలలో జరిగిన కిశోరి వికాసం కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం 2వ తేదీ నుండి జూన్ 10 వరకు కొనసాగనుండగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రబియా, రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌వో నాగరంగయ్య ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామన్నారు. ఇది బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారితే లక్ష్యమన్నారు. బాలికా సంఘాల ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ, గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 11 నుంచి 18ఏళ్ల బాలికలకు విద్య,ఆరోగ్యం, భద్రత,ఆర్థిక స్వాలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. బాలికల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ శేఖర్, మహిళా పోలీస్ పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సదుపాయాలు, సౌకర్యాలు చూసి కళాశాలలో చేరండి..!

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సన్నాహాలు
## -విలేఖరులతో కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థులు ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో చేరడానికిగాను అవసరమైన సన్నాహాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాలలో దరఖాస్తులు పొంది దానికి అవసరమైన సంబంధిత ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభంకాగానే ప్రవేశాలకు అవసరమైన సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో బీఏ కోర్సులో ఎకనామిక్స్,హిస్టరీ, పొలిటికల్‌సైన్స్, బీకాంకోర్సులో కంప్యూటర్ అప్లికేషన్, డిజిటల్ మార్కెటింగ్, అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏపీడీపీ) రిటైల్ అపరేషన్ కోర్సులో ప్రవేశించే వారికి ప్రస్తుతం వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఎక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు కచ్చితంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం తప్పనిసరిగా పొందవచ్చన్నారు. బీఎస్సీ కోర్సులో కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ గ్రూపులు ఉన్నాయన్నారు. వీటితోపాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, అత్యాధునిక జిమ్, యోగా తరగతులు, కో కరికులర్ ఆక్టివిటీలో భాగంగా చేరవచ్చన్నారు. అంతే కాకుండా అధునాతనమైన ల్యాబులు తరగతి గదులలో డిజిటల్ ప్యానెల్ నిర్వహించే విధంగా విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని విద్యార్థులు వారిని సంప్రదించి వివరాలు తెలుసుకొని దరఖాస్తులు అందజేయాలని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేష్‌నాయక్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

## -రూపానాయక్ తండాకు చెందిన గిరిజన ఉద్యోగుల ఔదార్యం

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేష్‌నాయక్ కుమార్తెలకు ఆర్థిక సాయం అందిస్తున్న నాగరాజునాయక్

ఉరవకొండ శివార్లలోని గుంతకల్లు రోడ్డులో ఏప్రిల్ 20వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేష్ నాయక్ కుటుంబానికి ఆయన స్వగ్రామమైన వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాకు చెందిన గిరిజన ఉద్యోగులు మేమున్నామంటూ ఒక లక్ష రూపాయలు ఆర్థికసాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో ఆయన మరణం, అంతకు ముందు 6నెలలక్రితం ఆయన భార్య సోమక్కబాయి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ఇద్దరు కుమార్తెల్లో పెద్ద కుమార్తె నిర్మల బాయి (దివ్యాంగురాలు), రెండో కుమార్తె యశోధబాయి (తిరుపతిపద్మావతి మహిళా యూనివర్సిటీలో పీజీ చదువుతోంది) పరిస్థితి అగమ్యగోచరంగామారింది. దీంతో గ్రామానికి చెందిన గిరిజన యువకుడు నాగరాజు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ యువత, ఉద్యోగ సంఘాల సహకారంతో గ్రామానికి చెందిన గిరిజన ఉద్యోగుల నుండి విరాళాలు ఒక లక్ష రూపాయలు సేకరించి శుక్రవారం మృతుడు వెంకటేష్‌నాయక్ ఇంటికి వెళ్లి సాయాన్ని కుమార్తెలకు అందజేసి అధైర్యపడవద్దు మేమున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు మాన సింగ్ నాయక్, వాల్యానాయక్, రవీంద్రనాయక్, మాన్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గంజికుంటలో వైభవంగా నీలగిరిస్వామి, అయ్యాళప్పస్వామిల మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం

## -పెద్దఎత్తున తరలివచ్చి మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త



పట్టం దేవర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



ఉచిత వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వజ్రకరూరు మండల పరిధిలోని గంజికుంట గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ చవితి శుక్రవారం నీలగిరిస్వామి, అయ్యాళప్పస్వామిల మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది. ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభమై 3వ తేదీ వరకు మూడు రోజులపాటు జరగనున్న పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం నీలగిరిస్వామి, అయ్యాళప్పస్వామివార్ల గంగపూజ, నీలగిరిస్వామి పూజ నల్లకంబడి పూజ జరిగింది. మధ్యాన్నం పటము పూజ, రాత్రి కామక్క కథ నిర్వహించారు. శనివారం పొంజు పూజ, అరికి బండారు గురువు దివంగత రేవణ సిద్ధేశ్వరస్వామి మనవడు రేవణసిద్దేశ్వర ఆధ్వర్యంలో జరుగనుంది.

**మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి :** కాగా గ్రామంలో జరిగిన నీలగిరిస్వామి, అయ్యాళప్పస్వామిల మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఆయన గ్రామానికి చేరుకోగానే కార్యనిర్వాహకులు ఆయన ఘన స్వాగతం పలికారు. ఆయన స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన :** పట్టాభిషేక మహోత్సవం సందర్బంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. రోగులు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకొని మందులు పొందారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, ఏఎన్ఎంలు తిరుమలదేవి, జ్యోతి, ఆశ వర్కర్లు సావిత్రి, శాంతమ్మ, జేవీవీ సభ్యుడు నీలకంఠ, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నెరమెట్లలో కిశోర వికాసం వేసవి శిబిరం

## -లక్ష్యాలను వివరించిన అంగన్‌వాడీలు

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త



కిశోర వికాసం సమ్మర్ క్యాంప్ దృశ్యం

మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలోని ఆర్డీటీ పాఠశాలలో శుక్రవారం కిశోర వికాసం వేసవి శిబిరం ప్రారంభమైంది. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు అశ్వర్థమ్మ, మంజుల, గ్రామ మహిళా పోలీస్ రాజేశ్వరి మాట్లాడుతూ 15 నుండి 18 సంవత్సరాలలోపు వయసుగల కిశోర బాలికలకు ఆర్డీటీ పాఠశాలలో వేసవి శిబిరం వారంలో రెండు రోజులపాటు జూన్ 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలు తప్పక హాజరై విషయాలను తెలుసుకోవాలని, నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలవల్ల జరిగే అనర్థాలు, అనారోగ్య సమస్యలు, ఇంటి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత, వేసవి ఎండల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సహాయకురాలు మారెక్క, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంతను కలిసిన కణేకల్లు వైసిపి నాయకులు.

కణేకల్లు, మే 02 ప్రభాతవార్త:



అనంత వెంకటరామిరెడ్డితో మాట్లాడుతున్న కణేకల్లు వైసిపి నాయకులు.

కణేకల్లు మండలంకు చెందిన పలువురు నాయకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలలో చోటు కల్పించడంతో పెద్ద ఎత్తున తరలివచ్చి వైయస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. ఈ సందర్బంగా నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్ఆర్‌సిపి కార్యకర్తలపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న ఆరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు చెప్పినట్లు తెలిపారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుగోపాల్‌రెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బద్రీనాథ్, పెద్దారెడ్డి, హల్లి నగరాజు, లోకేష్, నబీ, శేఖర్, హనుమంతు, మారెన్న, తుకారంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక ముఖ్య ఘట్టం జిల్లా ఎస్పీ వి.రత్న





పదవి విరమణ పొందిన పోలీస్ దంపతులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

శ్రీ సత్యసాయి జిల్లా, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి:

పదవీ విరమణ చేయడం ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య, హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య పదవీ విరమణ చేయడంతో శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు. వీరు పోలీసు శాఖలో అంకితభావంతో పని చేశారని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఇన్నాళ్లు పోలీసుశాఖలో చక్కటి పనితీరును కనబరిచారని, ఇకనుండీ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, ఏవో సుజాత ,సూపరెంటెంట్ మల్లికార్జున , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఆర్ ఐలు మహేష్, వలి,,ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఏఆర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

పుట్టపర్తి, మే 2, ప్రభాతవార్త

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్నిపథ్ పథకం కింద మ్యూజిషియన్ ట్రేడ్‌లో ప్రవేశం కోసం ప్రీరిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒ ప్రకటన విడుదల చేస్తూ, ఈ ఉద్యోగ అవకాశం ఇప్పుడు 04 సంవత్సరాల సర్వీస్‌కు పరిమితం చేయబడిందని, ఆ తర్వాత ఎంపిక చేసిన అభ్యర్థుల్లో 25 శాతం శాశ్వత ప్రవేశం ఉంటుందనీ వివరించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 2 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, క్లో రేస్ కోర్స్ క్యాంప్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ మరియు 7 ఆర్మెన్ సెలక్షన్ సెంటర్‌లో మ్యూజిషియన్ ట్రేడ్ కోసం ప్రీరిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ర్యాలీ కోసం 21 ఏప్రిల్ 2025న 11 గంటలకు ప్రారంభమైన https://agnipathvayo వెబ్ పోర్టల్ 11 మే 2025న 5 గంటలకు మూసివేయబడుతుందని తెలిపారు. ప్రొవిజనల్ అడ్మిట్ కార్డ్‌తో జారీ చేయబడిన రిజిస్టర్డ్ అభ్యర్థులు మాత్రమే రిక్రూట్‌మెంట్ ర్యాలీలో హాజరు కావడానికి అనుమతించబడతారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులైన యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం

## - హోం మంత్రి పరమేశ్వర్ రాజీనామా చేయాల్సిందే..... శ్రీరాములు ఆరోపణ



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న బళ్లారి మాజీ మంత్రి శ్రీరాములు

బళ్లారి, మే02, ప్రభాతవార్త;

రాష్ట్రంలో దౌర్జన్యాలు, హత్యలు మితిమీరి పోతున్నాయని, వీటి నియంత్రణకు పోలీసులు చర్య తీసుకోకపోగా ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తున్నదని, దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని, తక్షణమే హోం మంత్రి జి.పరమేశ్వర్ రాజీనామా చేయాలని సీనియర్ బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. స్థానిక పత్రికాభవన్‌లో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన మంగళూరులో సుహాష్‌శెట్టి అనే యువకుడిని నడి రోడ్డులో పట్టపగలు దారుణంగా హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. సుహాష్‌శెట్టి హత్య కేసులో నిందితుల్ని ఇంతవరకు అరెస్టు చేయలేదని తెలిపిన ఆయన హిందూ కార్యకర్త పరిస్థితి ఇలా ఉంటే జన సామాన్యుల గతేంటి? అని ప్రశ్నించారు. హోం మంత్రి తన పోలీసుశాఖ పట్ల పూర్తిగా విఫలమయ్యారని, పోలీసుల్ని వారి కార్య వైఖరిపై కనీసం పట్టు కూడా లేకుండా పోయిందని, పరమేశ్వర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్, సంగ్‌పరివార్ ఆర్ఎస్ఎస్ లాంటి హిందూ సంఘ సంస్థలకు చెందిన కార్యకర్తల హత్య జరుగుతున్నదన్నారు. ఇది ఇలాగే కొనసాగితే దీనికి విముక్తి ఎప్పుడని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, ఇది ఆస్తిపాస్తులు, ఫ్యాక్షన్‌తో కూడుకున్న హత్య కాదని, ఇదొక విద్వేషంతో కూడుకున్న, ముందుగానే స్కెచ్ వేసుకున్న హత్యోదంతమని ఆరోపించారు. హిందువులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. ఇదొక ప్రీప్లాన్డ్ మర్డర్. వాహనంతో కారులో వెళ్తున్న సుహాష్‌శెట్టిని ఢీకొట్టి అనంతరం వాహనంలో ఉన్న వ్యక్తులు కారులో నుంచి సుహాష్‌శెట్టిని బయటకు లాగి మారుణాయుదాలతో నరికి చంపారన్నారు. ఈ ఘటనతో ఈ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యిందన్నారు. స్పీకర్ యు.టి.ఖాదర్ కూడా అండర్ వరల్డ్ మాఫియా గ్యాంగ్‌చే తనకు బెదిరింపులు వస్తున్నాయని చెప్పారంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ సంస్థలపై నమోదైన కేసులు మూసి వేస్తున్నారని, తద్వారా వారికి ప్రోత్సాహం ఇచ్చినట్లయ్యిందని, అందువల్లే హిందూ కార్యకర్తల హత్య జరుగుతున్నదని, సుహాష్‌శెట్టి హత్య కేసును సీబీఐకు అప్పగించాలని, నైతిక బాధ్యత వహించి హోం మంత్రి పరమేశ్వర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంలో బీజేపీకి చెందిన కార్పొరేటర్ గోవిందరాజులు ఉన్నారు.

# హిందూ పర్యాటకుల హత్యను ఖండిస్తూ హిందూ సంఘ సంస్థల ప్రతిఘటన

బళ్లారి, మే02, ప్రభాతవార్త;

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రవాదులచే హిందూవులపై ఊచకోతను ఖండిస్తూ హిందూ జాగరణ వేదిక పదాధికారులు, కార్యకర్తలు, విశ్వ హిందూ పరిషత్ భజరంగదళ్ సభ్యులు, కార్యకర్తలు ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. స్థానిక రాయల్ సర్కిల్‌లో ప్రదర్శనకారులు నిరసన వ్యక్తం చేస్తూ ఉగ్రవాదుల్ని హతమార్చి, వారికి కొమ్ము కాస్తున్న పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. హత్యాకాండలో అమరులైన వారి ఆత్మకు శాంతిని చేకూర్చేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా, ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించిన పదాధికారులు, హిందూ పర సంఘసంస్థల నాయకులు తమ ప్రసంగాల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. భజరంగదళ్‌కు చెందిన హేమన్నగౌడ, జిల్లా గోరక్షక సమితి నాయకులు వీరన్నగౌడ, హరినాథ్, సాగర్ స్వామాట్, బీజేపీ జిల్లాధ్యక్షుడు అనిల్‌నాయుడుల నేతృత్వంలో ప్రతిఘటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో డి.సి. కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు.

# సిడ్నీలో వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ పర్యటన ఘన ఆరంభం

## ఆలూరు సాంబశివారెడ్డి గారి ఆధ్వర్యంలో తొలి సమావేశం విజయవంతం



సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి



సమావేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి మద్దతు దారులు

శింగనమల, మే 2 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్, అనంత పురం జిల్లా వాసి ఆలూరు సాంబశివారెడ్డి చేపట్టిన గ్లోబల్ కనెక్ట్ పర్యటనకు సిడ్నీలో శుభారంభం జరిగింది. శుక్రవారం సిడ్నీ నగరంలో నిర్వహించిన తొలి సమావేశం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను కలిపి, ప్రజల ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకురా వాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రారం భమైంది. ఈ సమావేశంలో ఆలూరు సాంబశివారెడ్డి గారు మాట్లాడుతూ.. జగనన్న నాయకుడు కాదు, ఒక స్టేట్స్ మెన్.. ప్రజల గుండె ధ్వనిని అర్థం చేసుకునే మార్గదర్శి. ఆయన 3,648 కిలోమీటర్లు ఓటు కోసం కాదు ప్రతి గుండెను వినటానికే నడిచారన్నారు. ప్రతి హామీని ఒక నైతిక ఒప్పందంగా భావించి, 99శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మేనిఫెస్టో నా బైబిల్.. నా భగవ్గీత..నా ఖురాన్.. అని చెప్పే నాయకుడు ఆయన అన్నారు. ఆయన పాలనలో స్కాం లేదు సేవ ఉంది. గెలుపు కోసం కాదు ప్రజల గౌర వం కోసం పాలన సాగించారన్నారు. ప్రజల ఇంటి వద్దకే పాలనను చేరుస్తూ..ప్రతి వర్గానికీ.. ప్రతి ఇంటికీ అండగా నిలిచారన్నారు. దేశంలో ఇలా నైతికత, నిబద్ధతతో ఉన్న నాయకు డు మరొకరు లేరని ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ పాలనలో తీసు కొచ్చిన విప్లవాత్మక మార్పులు సచివా లయాలు, వాలంటీర్లు, స్పందన, సామాజిక ఆడిట్లు, ఆరోగ్య విప్లవం, మెడికల్ కాలేజీలు, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ విస్తరణ, విద్యా విప్లవం నాడునేడు, డిజిటల్ తరగతులు, విద్యా దీవెన, ట్యాబ్లెట్లు, 4.47లక్షల కోట్లు డీబీటీ, అమ్మఒడి, చేయూత, రైతు భ రోసాతోపాటు 13 లక్షల కోట్ల పెట్టుబడులు, మెగా ప్రాజెక్టులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, ఇండస్ట్రియల్ పార్కులు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆస్ట్రేలియా వైఎస్ ఆర్సీపీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సిడ్నీ కన్వీనర్ అమర్, స్థానిక వైఎస్సార్సీపీ మద్దతుదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు భవిష్యత్తు తరాలకు విజ్ఞాన కేంద్రాలుగా మారాలి

## - సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ



మాట్లాడుతున్న సంస్థ పర్సన్ ఇన్‌చార్జ్ శివనారాయణ శర్మ



కార్యక్రమానికి హాజరైన సభ్యులు

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బందికి సంయుక్త కలెక్టర్‌చ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ శివ నారాయణ శర్మచే శుక్రవారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో ఈ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, జిల్లా గ్రంథాలయ సంస్థలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని, అలాగే పోటీ పరీక్షల పుస్తకాలు విద్యార్థులకు అందు బాటులో ఉంచాలని, గ్రంథాలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని, గ్రంథాలయ పన్ను వసూలు కొరకు కృషి చేయాలని ఆయ న తెలియప రిచారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయానికి డిఎస్సీ పోటీ పరీక్షల పుస్తకాలు అందజేసిన డాక్టర్ బృంద, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒక సెట్ 28 పుస్తకాలు, ఎస్ఎల్వి బుక్ స్టాల్ వారు 17 పుస్తకాలు, స్టూడెంట్ బుక్ సెం టర్ వారు 19 పుస్తకాలు బహుకరి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ బృందా మాట్లాడుతూ. .గ్రంథాలయానికి విచ్చేసి ప్రతి ఒక్కరు సదవకాశాన్ని వినియోగి ంచుకోవాలని, ఆశావాహ దృక్పథంతో కష్ట పడే తత్వం, అంకిత భావం, దృఢ సంకల్పంతో ఎన్నో మెలుకువలను నేర్చు కొని విజయం సాధించాలని సందేశం ఇచ్చారు. వీరిని సంయుక్త కలెక్టర్, పర్సన్ ఇంచార్జ్, జిల్లా గ్రంథాల య సంస్థ కార్యదర్శి గ్రంథాల యానికి విరాళంగా అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వేసవి శిక్షణ శిబిరమునకు మండల గ్రంథాల యములో రిసోర్స్ పర్సన్‌గా స్వచ్ఛందంగా పనిచే యుటకు మండల శాఖ గ్రంథాలయ అధికారిని సంప్ర దించాలన్నారు. రిసోర్స్ పర్సన్స్ చేసిన సేవ లకు గాను కలెక్టర్ ద్వారా సమ్మర్ క్యాంప్ చివరి రోజున సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడు ను అని పర్సన్ ఇంచార్జ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మనం పని చేస్తున్నది పేషేంట్‌ల కోసమే నిర్లక్ష్యం వద్దు

**గోరంట్ల ఆస్పత్రిలో మరో నెలలోపు పోస్టుమాస్టం సౌకర్యం కల్పిస్తాం - సిబ్బంది కొరత వల్లే రెఫర్లు అవుతున్నాయి స్టాఫ్ ను భర్తీ చేస్తాం - వైద్య సేవలకు డబ్బులు అడిగినా బయట మందులకు రెఫర్ చేసిన ఫిర్యాదు చేయొచ్చు - ఇది మంత్రి ఇలాఖా జర జాగ్రత్తగా విధులు నిర్వహించండి - విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన నలుగురు సిబ్బందికి మెమొలు..!!- గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా డిసిహెచ్ఎస్ అధికారి రవికుమార్.**



మాట్లాడుతున్న జిల్లా అధికారి



డాక్టర్లతో వివరాలను అడిగి తెలుసుకుంటున్న వైనం.



మందుల పంపిణీ విభాగాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.

గోరంట్ల,
మే 02 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజల కోసం నిరంతరం వైద్య సేవలు అందజేస్తామని ఎక్కడ మందులు కొరత లేదని విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఉమ్మడి అనంతపురం జిల్లా డిసిహెచ్ఎస్ అధికారి రవికుమార్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక మహోన్నతమైనటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది హాజరు పట్టిక, ఓపి విభాగం వివరాలు, సిబ్బంది పనితీరు వంటి వాటిపై రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి తనిఖీల్లో భాగంగా మందుల పంపిణీ విభాగం, సూది మందు విభాగం, డెంటల్ విభాగం, మరుగుదొడ్లు తదితరు వాటిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బంది పనితీరుపై సుత్తి మెత్తగా మందలిస్తూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన నలుగురు సిబ్బందికి మెమోలు అందజేయాలని ఆయన ఆదేశించారు.వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజల పట్ల గౌరవంగా మెలగాలని ఆప్యాయతతో పలకరించాలని సూచించారు. గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలరోజుల వ్యవధిలో పోస్టుమార్టం సేవలు అందు బాటులోకి తెస్తామని, వైద్య సిబ్బంది కొరత వల్ల కొంతమేర ఇతర ప్రాంతా లకు మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేయాల్సి వస్తుందని కాళీ పోస్టులను భర్తీ చేస్తామని ఆయన అన్నారు. గోరంట్ల స్థానిక మంత్రి ప్రాతినిత్యం వహిస్తున్న మండలమని ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. ఆస్పత్రిలో వైద్య సేవల కోసం ఎవరైనా డబ్బులు అడిగినా, మందుల కోసం బయటకి రిఫర్ చేసిన ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్‌తో పాటు పలువురు వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీదే

## - అనుబంధ సంఘాల నేతలకు సూచించిన అనంత



అనంతను సన్మానిస్తున్న నేతలు



అనంతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మహిళా నేతలు

అనంతపురం సిటీ, మే 2 ప్రభాతవార్త

కూటమి పాలనలోని ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అనుబంధ సంఘాల నేతలపైనే ఉందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ జిల్లా నగర కమిటీలలో పదవులు పొందిన నేతలు జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిండ్డిని కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరిచి కృతజ్ఞ తలు తెలియజేశ్వారు. అనుబంధ కమిటీలలో తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రతి ఇంటికి గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనతను వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సాధించారన్నారు. వైసిపి పాలన కంటే రెట్టింపు పథకాలను ఇస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం 11 నెలల పాల నలో పెన్షన్లు తప్ప ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని అందించలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పార్టీ నేతలు, శ్రేణులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను సాధించుకుందాం

## లేబర్ కోడ్ విధానాన్ని రూపుమాపేవరకు పోరాడుద్దాం... సిపిఐ కన్వీనర్ రెడప్ప



మే డే సంబరాలు జరుపుకుంటున్న సిపిఐ నాయకులు, కార్మికులు

తనకల్లు, మే 02 ప్రభాతవార్త:

తనకల్లు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సిపిఐ కన్వీనర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో మే డేను ఘనంగా నిర్వహించారు. కార్మికుల పండుగ రోజు సందర్భంగా ఏఐటిసి జెండాను ఎగరవేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కన్వీనర్ రెడ్డప్ప మాట్లాడుతూ కార్మికుల శ్రమదోపిడిని గుర్తించి 16గంటల నుండి 18గంటలు పని చేయిస్తున్న యజమానుల ఆగడాలను కట్టించేందుకు ఆమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్లో 8గంటల పని సమయాన్ని తగ్గించాలంటూ 1886మే 1వ తేదీన మొదలైన ఉద్యమమే విప్లవమే కార్మిక దినోత్సవంగా రూపుదిద్దుకుందన్నారు. ఆరోజు జరిగిన సంఘటనలో కార్మికుడి ఎర్రచొక్కా రక్తంతో తడవడంతో ఆ ఎర్రచొక్క ఎగురవేయడమే ఎర్ర జెండాగా మనం ఎగురవేస్తున్నామనేది నిజం అన్నారు. తరువాత ప్రపంచ వ్యాప్తంగా అనేక కార్మిక సంఘాలు ఏర్పడి కార్మిక హక్కుల కోసం పోరాడి మే ఒకటో తేదీని కార్మిక దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను హరిం చి వాటిని కుదించి వర్గాలుగా విడగొట్టి పబ్బం కడుక్కోవాలని చూస్తు న్నా యని కార్మికుల హక్కుల సాదన కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉం టుందన్నారు. ముఖ్యంగా లేబర్ కోడ్ విధానాన్ని ఎత్తేసే వర కు అలుపెరగని పోరాటాలు సాగిస్తామన్నారు. రైతు కూలీలకు కార్మి కులకు కర్షకులకు అసంఘ టిత కార్మికులకు అందరికి ఎర్రజెండా అండగా నిలుస్తుందని మే డే వర్ధిల్లాలి అనే నినాదా లతో కూడలి మొత్తం దద్దరి ల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, సిపిఐ నాయకులు అనందు, రవి, రవీంద్ర నాయక్, రెడ్డప్ప, ఏఐటయుసి నాయకులు చలపతి, నరసింహులు నాయక్, మూర్తి, మహిళా నాయకులు సుగుణమ్మ, గౌరమ్మ, అనసూయమ్మ, భవన నిర్మాణ కార్మికులు, వెంకటేశులు, శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, వెంకట రమణ, మండలంలోని కార్మికులు కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఎమ్మార్వో దేవేందర్ నాయక్

నంబులపూలకుంట, మే 2 ప్రభాతవార్త

వడదెబ్బ పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో దేవే ందర్ నాయక్ అన్నారు. శుక్రవారం ప్రభాతవార్తతో ఆయన మాట్లా డుతూ.. ఈ నెలలో ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ప్రజల అప్రమ త్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎండల్లో తిరగకుండా అనవసరంగా బయట తిరగడం మానుకోవాలన్నారు. తరచు గా చల్ల ని ద్రవాలు, నీళ్ల త్రాగడం ఆరోగ్యానికి మంచిదన్నారు. అలాగే పిల్లలు బావులు వద్దకు ఈతకు వెళ్లేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో ఉండాలని అన్నా రు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెవె న్యూ సేవలు మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్లాస్మా కళాశాల పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులు మోసం చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - ఆర్ఐఓకి వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



ఆర్ఐఓకి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త

విషయం: అనంతపురం నగరంలోని రెండవ రోడ్‌లో ఉన్నటువంటి ప్లాస్మా అకాడమీ యాజమాన్యం ప్లాస్మా కళాశాల పేరు చెబుతూ విద్యా ర్థులను పక్కదారు పట్టిస్తూ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్య లు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ఐఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. ప్లాస్మా కళాశాలల పర్మిషన్ కూడా లేకుండా విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయలు ప్లాస్మా అకాడమీ దోచుకుంటుందని అన్నారు. పదవ తరగతి ఫలితాలు వచ్చిన తర్వాత మెరిట్ వచ్చిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ నిర్వహించి విద్యార్థులను వారి వివరాలు సేకరించిందని అన్నారు. అయితే ఆ అకాడమీకి గాని లేదా అకాడమీ సంబంధిత కళాశాలలో గాని ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదని అన్నారు. ఈ మెరిట్ వచ్చిన విద్యార్థులతో ఒక్కో విద్యార్థుల నుంచి రూ.2 లక్షల ఫీజు వసూలు చేస్తూ జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు సంసిద్ధం చేస్తామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వచ్చినటువంటి ర్యాంకులను వలగా వేసి ఒక విద్యార్థి నుంచి రెండు లక్షల రూపాయలు వరకు వసూలు చేసే ప్రయత్నం ప్లాస్మా అకాడమీ కళాశాల పేరుతో మోసం చేస్తున్నారన్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి ప్లాస్మా లాంటి మోసపూరిత అకాడ మీ లను తరిమేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జి ల్లా ఉపాధ్యక్షుడు తరిమెలగిరి జిల్లా సహాయ కార్యదర్శి భీమేష్, నగర నాయ కులు విజయ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు సమాజంపై అవగాహన కల్పించాలి

## - కిషోరి వికాసం పై శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన కిశోర బాలికలు, ఇతరులు

రాప్తాడు, మే 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సిడిపిఓ ఆదేశాల మేరకు కిశోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం ప్రారంభ మైనది. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నా మాట్లాడుతూ.. కిశోర బాలికలకు ఈనెల 2 నుంచి 10వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. 11 నుంచి 18 సంవత్సరాలలోపు ఆడపిల్ల లని కిశోర బాలికలుగా గుర్తించబడతారు. కిశోర బాలికలకు చదువుపైన, పోషకాహారంపైన, వ్యక్తిత్వ వికాసంపైన, పరిసరాలు, సమాజం గురించి అవగాహన కలిగించారు. ఈ వేసవి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య పరంగా ఆర్థికపరంగా, సామాజి కపం ంగా ఎలా నడుచుకో వాలో తెలియ జేశారు. ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసు కోవాలో ఈ శిక్షణ షెడ్యూల్ ప్రకారంగా తెలియ జేశారు. ఈ షెడ్యూల్ ఉన్నంతవరకు కిశోర బాలికలందరూ విషయాన్ని శ్రద్ధగా వినాలన్నారు. ఈ కిశోర వికాసమే రేపటి నవ సమాజానికి నాంది కనుక బాల్య వివాహాలు జరగకుండా తమను తామే కాపాడుకోవాలన్నారు. సమాజంలో జరిగే అనర్థాల బారిన పడినప్పుడు స్వీయ రక్షణ నేర్చుకోవాలని, ఆర్థికపరమైన సూచనలను అవలంబించలన్నారు. కిషోర్ బాలికలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందితే సమాజం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అరుణమ్మ, మహిళా పోలీసులు, రాజేశ్వరి, సాజియా, అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కిషోర వికాసం బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

## - ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ

## - జి.కొట్టాల సచివాలయంలో కిసోర వికాసం సమ్మర్ క్యాంప్





.కిషోర బాలికలు, అంగన్‌వాడి కార్యకర్త, ఏఎన్ఎంలతో కలిసి కిషోర వికాసం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పామిడి, మే 02 ప్రభాతవార్త

కిషోర వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ పేర్కొన్నారు. మండల పరిదిలోని జి.కొట్టాల సచివాలయంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర వికాసం సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికారిత దిశగా కిషోర బాలిక వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని తెలిపారు. 10వ తరగతి తర్వాత ఇంట కెళ్ళిపోయే 18 ఏళ్ళలోపు బాలికలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి బాల్య వివాహాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనావుందన్నారు. ప్రభుత్వం కిషోర వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్ర మాన్ని రూపొందించి విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత పరిశుభ్రత, బాలికలకు ఎదురయ్యే సమస్యలపై 12 అంశాలపై జూన్ 10వ తేది వరకూ అవగాహన కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఈరోజు బాలికల సమిష్టి పరిచయం జరిగిందని 6న రుతుక్రమం, పరిశుభ్రత నిర్వాహణ, లైంగిక విద్య, 9న బాల్యవివాహం, పునరుత్పత్తి, ఆరోగ్యం, 13న బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, 16న కౌమార దశలో ఇనుము లోపం, రక్తహీనత, 20న లింగ అసమానత, 23న విద్య, కెరీర్, మార్గదర్శకత్వం, నైపుణ్యాల ప్రాముఖ్యం, 27న సైబర్ మోసాలు, ఆన్‌లైన్ భద్రత, సమస్యలు, 30న ఆర్థిక నిర్వాహణ, జూన్ 3న కౌమార బాలికల నాయకత్వం, సాధికారిత, 6న శారీరక వ్యాయా మం, క్రీడ లు, ఆటలు ప్రాముఖ్యం, 10న బాల్య వివాహంతో కలిగే అనర్దాలపై అవగా హనతో కిషోర వికాసం సమ్మర్ క్యాంప్ ముగుస్తుందన్నారు. 11 ఏళ్ళ నుండి 18 ఏళ్ళలోపు బాలికలను రిజిస్ట్రేషన్ చేసుకుని బాల్యవివాహాలు, విద్య, ఆరోగ్యం, లోకపోషణ, మొబైల్ ఆన్‌లైన్ ద్వార కలిగే ఆనర్దాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహణ కల్పిం చారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ కిషోర బాలి కలు, అంగన్‌వాడి కార్యకర్త, ఏఎన్ఎం, జిఎంఎస్‌కేలతో కలిసి కిషోర వికాసం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిఎంఎస్‌కే, ఏఎన్ఎం, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం పై శిక్షణ



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నార్పల మే 02, ప్రభాతవార్త

నార్పల మండలం కేసేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైనది.ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని మాట్లా డుతూ కిషోర్ బాలికలకు ఈనెల 2 తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించబడతయన్నారు. 11 నుంచి 18 సంవ త్సరాల లోపు ఆడపిల్లలని కిశోర బాలికలుగా గుర్తించ బడతారు. కిషోర్ బాలికలకు చదు వుపైన, పోషకాహారం పైన, వ్యక్తిత్వ వికాసం పైన, పరి సరాలు మరియు సమాజం గురించి అవగాహన కలిగించారు. ఈ వేసవి శిక్షణ కార్యక్రమా లను ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య పరంగా ఆర్థికప రంగా మరియు సామాజికపరంగా ఎలా నడుచు కోవాలో తెలియజేశారు. ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలో ఈ శిక్షణ షెడ్యూల్ ప్రకారంగా తెలియ జేశారు. ఈ షెడ్యూల్ ఉన్నంతవరకు కిషోర్ బాలికల ందరూ విషయాన్ని శ్రద్ధగా వినాలన్నారు. ఈ కిషోరీ వికాసమే రేపటి నవ సమా జానికి నాంది కనుక బాల్య వివాహాలు జరగకుండా తమను తామే కాపా డుకోవాలన్నారు. సమాజంలో జరిగే అనర్థాల బారిన పడినప్పుడు స్వీయ రక్షణ కోసం కొన్ని ట్రిక్స్ నేర్చు కోవాలని, ఆర్థికపరమైన సూచనలను అవలంబించలన్నారు. కిషోర్ బాలి కలు అన్ని రకాలుగా అభివృద్ధి చిందితే సమాజం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎల్ డబ్ల్యు మారుతి ప్రసాద్,అంగన్వాడి కార్య కర్తలు రామాంజినమ్మ, రాధమ్మ, నాగలక్ష్మి కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# అర్హులకు పింఛన్లు మంజూరు - టిడిపి ధర్మవరపు మురళి



పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ధర్మవరపు మురళి

రాప్తాడు, మే 2 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం జి.కొత్తపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కె.సుధాకర్ డయాలసిస్‌తో బాధపడుతున్నారు. టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి దృష్టికి తీసుకెళ్లడంతో మండల ఎంపీడీవోతో మాట్లాడి పింఛన్ మంజూరు చేయించి నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పింఛన్ డబ్బులు రూ.10,000 అందజేశారు. అలాగే మండల వ్యాప్తంగా కొంత మం దికి కొత్తగా పింఛన్లు మంజూరు కాగా పింఛన్ డబ్బులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి సోమర నారాయణస్వామి పంచాయతీ సెక్రెటరీ విజయ్ ఉన్నారు.

# గురుకుల పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, కన్వీనర్‌గా జి.అశ్రతవలి

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త

మహాత్మా జోతిబాపూలే గురుకులా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, కన్వీనర్‌గా జి.అశ్రతవలి (పిజిటి హిందీ)నియమిస్తూ బిసి వెల్ఫేర్ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు ఏప్రిల్ 29న జారీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు ఉన్నటువంటి కెజె జోనాథన్‌కు 62 సంవత్సరాలు పూర్తి కావడంతో పదవీ విరమణ పొందినట్లు అందులో పేర్కొన్నారు.

# మే 4న భగీరథ మహర్షి జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఈ నెల 4న ఉదయం 9:30 గంటలకు కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రి ఎ దురుగా ఆర్‌డిటి బస్టాండ్ దగ్గర ఉన్న విగ్రహానికి పుష్ప మాల అలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఖుష్బూకొఠారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధి కారులు, కుల సంఘం నాయకులు, తప్పక విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

# చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ

యాడికి, మే 2 ప్రభాతవా ర్తరైల్వే ఇంజనీరు శశిధర్ మనవడు అకీరా 2వ పుట్టినరోజు సందర్భంగా 22 మంది చిరువ్యాపారులకు శుక్రవారం గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. వేసవికాలం కావడంతో చిరు వ్యాపారస్తులు ఎండనక వాననక కష్టపడుతున్న వారికి కాస్త నీడ కొరకు శశిధర్ కోరిక మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. వారు అకీరాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సురేష్, అరుణ్ బాబు, జిఎస్ టి రవి,మధు రెడ్డి, రంగనాయకులు, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# కరువు నేలలో వారిద్దరూ దేవుళ్ళు..

( మొదటి పేజీ తరువాయి ) బాబా అన్ని వనరులు పకడ్బందీగా సమకూర్చారు. 2011 సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన సత్యసాయిబాబా మన నుంచి దూరమయ్యారు. సత్యసాయిబాబా సేవలు, ఆధ్యాత్మిక, నైతిక విలువలు పెంపొందించే బోధనలు, సేవలు చూసే విదేశాల నుంచి భక్తులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి చూసిన తర్వాతే అంతర్గతంగా విరాళాలు ఇచ్చేవారు అని చెబుతుంటారు. అయితే ఆ విరాళాల గురించి శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ ఎంత గోప్యత పాటించేవారు.. ఏడాదికి ఒక సారి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి కార్యక్రమాలను ఖర్చులు, నిధులు వివరాలను బహిర్గతం చేస్తూ వస్తున్నారు. అదేవిధంగా విన్సెంట్ ఫెర్రర్, ఇతర ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు అనంతపురం జిల్లా కరువు పరిస్థితులను, పేదరికాన్ని, వెనుకబడి తనాన్ని, ఇతర పరిస్థితులను నివేదికల ద్వారా విదేశీ సంస్థలకు, దాతలకు పంపుతూ వచ్చారు. ఆ మేరకు స్పెయిన్ తదితర దేశాల నుంచి ఇక్కడ పరిస్థితులు చూసేందుకు తరచూ వచ్చేవారు. వాళ్ల ఇక్కడ పరిస్థితులను కల్లారా చూసి నివేదికరిస్తూ వచ్చారు. అలాంటి విదేశ ప్రతినిధులకు అర్థమయ్యే విధంగా పరిస్థితులను వివరించేందుకు స్పెయిన్ భాషను మనవాళ్లకు నేర్పించే కోర్సులు కూడా ప్రవేశపెట్టారన్నారు. ఆ విధంగా ఆర్డీటి సంస్థ ఎంతో కృషి చేసి విదేశీ నిధులు ప్రతియేటా వచ్చే విధంగా దారులు కల్పించింది. అయితే గత రెండేళ్ల నుంచి విదేశాల నుంచి ఆర్‌డిటికి నిధులు రావడం కష్టంగా మారింది. ఎఫ్‌సిఆర్ఏ కింద విదేశీ నిధులు విరాళాలు వచ్చే ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిలుపుదల చేసింది. ఈ విషయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు ఆర్డిటికీ అండగా నిలబడ్డారు. ఈ విషయంలో బిజెపికి చెందిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ చొరవ తీసుకొని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి పరిస్థితి గురించి ఆర్డిటిని ప్రత్యేక దృష్టితో చూసి ఆదుకోవాలని విన్నవించారు. ఉమ్మడి అనంతపురము జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమి లినేని సురేంద్రబాబు, దగ్గుబాటి ప్రసాద్, బండారి శ్రావణిలు రాష్ట్ర ప్రభుత్వవిప్ కాలవ శ్రీనివాసులు నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి ఆర్‌డిటి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. నేను స్వయంగా కేంద్రానికి ఆర్డిటి గురించి లేఖ రాస్తానని మీరు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబునాయుడు టిడిపి నేతలకు దిశ నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్‌డిటి సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తుందని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

# వైసిపి కార్యకర్తలకు జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్

( మొదటి పేజీ తరువాయి ) ఆయన సరిపోదు. ఆయన అంటే నాకు సరిపోదు. శనివారము, ఆదివారము మోటార్ సైకిల్ పై మాజీ ఎమ్మెల్యే వస్తాడని చెప్పుకుంటున్నారు. ఎట్లా రాణిస్తారు డిన్నర్ ఎందుకు ఇస్తారు, కొంతమంది కీ తిప్పి డిన్నర్లకు సిద్ధం చేస్తున్నారు. పెద్దవడుగూరు మండలంలోకి తిప్పి డిన్నర్లు ఇప్పించే వారు సూర్యనారాయణ రెడ్డి, గౌడు, శరభారెడ్డి, రామచంద్ర లాంటి వారు ఉన్నారు.. ముందు వాళ్ల డిన్నర్ ఇచ్చి చూడాలని జేసీ ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో హెచ్చరికలు చేశారు.